హామీల అమలులో మోదీ విఫలం

● ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు భిక్షపతి

తొర్రూరు: రైతులకిచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రధాని మోదీ విఫలమయ్యారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఓమ భిక్షపతి, టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ వామపక్ష సంఘాల ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లపై తహసీల్దారు శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. నేడు జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బొల్లం అశోక్, ముంజంపల్లి వీరన్న, శ్రీధర్, లింగయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

కురవి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ రైతు, కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని కోరుతూ రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు సుధాకర్, మల్లయ్య, పాపయ్య, కడియం సత్యం మాట్లాడారు.

తహసీల్దార్‌కు వినతి

దంతాలపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతుకార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రైతు కార్మిక సంఘాల జాయింట్ కమిటీ సీఐటీయూ, ఏఐఏడబ్ల్యూ, ఏఐఏకెఎస్, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో తహసీల్దారు రాజేశ్వర్‌కు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు మోహన్, లిగయ్య పాల్గొన్నారు.

కేసముద్రం: మోదీ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి అంటూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్మిక సంఘాల నాయకులు సోమవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్, వెంకన్న, ఎల్లయ్య, ఆవుల కట్టయ్య, బిచ్చానాయక్ పాల్గొన్నారు.


కురవి: ధర్నా చేస్తున్న నాయకులు

రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

నెహ్రూసెంటర్: మోదీ సర్కార్ తీసుకువచ్చిన రైతు, కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.

మరిపెడ: ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుండగాని మధుసుదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పలయ్య, జిన్నా లచ్చన్న, కందాల రమేశ్, బానాల రాజన్న పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం

డోర్నకల్: బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామని సీపీఎం మండల కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. తహసీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నవాబ్, వెంకటేశ్వర్లు, వెంకట్రాములు, మల్లేశం, పావని వెంకన్న పాల్గొన్నారు.


డోర్నకల్: ధర్నా చేస్తున్న నాయకులు


తొర్రూరు: వినతిపత్రం ఇస్తున్న నాయకులు

లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

కొత్తగూడ: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని వివిధ రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బూర్క బుచ్చిరాములు, యుగెంధర్, పాపయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

తొర్రూరు: సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సైబర్‌నేరాలు, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఎం పద్మావతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సీఐ మాట్లాడారు. సైబర్ మోసగాళ్లు ప్రలోభాలకు గురి చేసే మెసేజ్‌లు పంపి మోసగిస్తున్నారన్నారు. వాట్సప్‌లకు పంపే ఏపీకే లింకులు ఓపెన్ చేయవద్దని, బ్యాంకు ఖాతాల వివరాలు వెల్లడించవద్దన్నారు. కార్యక్రమంలో ఎస్సై రాంజీనాయక్, ఐసీఐసీఐ బ్యాంకు ప్రతినిధి రాజేంద్రప్రసాద్, ఎంఎఫ్ విజయ్‌కుమార్, ఎస్‌టీఐ రజితారెడ్డి పాల్గొన్నారు.


డిపోలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

● ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

కేసముద్రం: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. సోమవారం మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో కేసముద్రం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడారు. కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, గుగులోతు దస్రూనాయక్, బండారు వెంకన్న, కూరెల్లి సతీష్, సీఈఓ వెంకటాచలం, డైరెక్టర్లు పాల్గొన్నారు.


కేసముద్రం: తాళ్లపూసపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

తొర్రూరు రూరల్: దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి కోరారు. మండలంలోని ఫత్తేపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, నరేందర్‌రెడ్డి, శ్రావణ్, ఇట్టె ప్రభాకర్‌రెడ్డి, పెద్ది ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

మహబూబాబాద్ రూరల్: రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మల్యాల మాజీ ఎంపీటీసీ బానోత్ చిమ్నానాయక్ అన్నారు. గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం తిలక్, లాలావాత్ రమేష్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బెల్లి ముత్తయ్య, సుందర్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



మహబూబాబాద్ అర్బన్: ఇటీవల జిల్లా కేంద్రంలోని నిర్వహించిన అథ్లెటిక్ పోటీల్లో మోడల్ స్కూల్ ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు, పీడీ సింధు వర్మ తెలిపారు. ప్రణయ్, విష్ణు, చరణ్, వెంకటసాయి, ప్రేమ్ చంద్, రాజా, విష్ణు ప్రతిభ కనబర్చినట్లు పేర్కొన్నారు. అనంతారం మోడల్ స్కూల్‌లో సోమవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

తొర్రూరు రూరల్‌లో..



తొర్రూరు రూరల్: రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్ పోటీలకు స్థానిక పీఎస్ఆర్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. తాజాగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. 100మీటర్ల పరుగులో గుగులోతు ప్రదీప్, 600మీటర్ల విభాగంలో ధరావత్ ముక్తేశ్వరీ, షాట్‌పుట్‌లో బానోతు చరణ్, జావెలిన్ త్రో విభాగంలో బానోతు రుషేంద్రనాథ్ సత్తాచాటి డిసెంబర్ 1న మంచిర్యాలలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పానుగోటి సోమేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ బీనారెజీ, పీఈటీ సోమన్న పాల్గొన్నారు.

పోషకాహారం పంపిణీ



తొర్రూరు: పోషకాహారం తీసుకుంటే గర్భిణులు ఆరోగ్యంగా ఉంటారని తొర్రూరు ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ సుగుణాకర్‌రాజు అన్నారు. స్థానిక ఫార్మసిస్టు పారుపల్లి మహేశ్వర్ తన తండ్రి అప్పయ్య వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణులకు పోషకాహార వితరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్, జోన్ చైర్‌పర్సన్ రేగూరి శ్రీదేవి, వైద్యులు మీరాజ్, ప్రియాంక పాల్గొన్నారు.

మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలి

కేసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకుని, ఆర్థికంగా ఎదగాలని ఎంపీడీఓ క్రాంతి అన్నారు. సోమవారం ఇనుగుర్తి మండల కేంద్రంతోపాటు, కోమటిపల్లి గ్రామాల్లో గల చెరువుల్లో చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో ఏఓ వెంకన్న, జిల్లా చీఫ్ ప్రమోటర్ రమేష్, సంఘం మండల అధ్యక్షుడు మల్లం యాకయ్య, సొసైటీ అధ్యక్షుడు మాలి ముత్తయ్య పాల్గొన్నారు.


వ్యాయామంతో ఆరోగ్యం

మహబూబాబాద్ రూరల్: ప్రతిరోజు వ్యాయామం చేయటం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందగలుగుతామని రెడ్యాల ఏహెచ్ఎస్ హెచ్ఎం బి.సక్రు అన్నారు. జాతీయ వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫిజికల్ డైరెక్టర్ ధరావత్ మోహన్ నాయక్, పీఈటీ ఎండి. ఇస్మాయిల్‌ను సోమవారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు వెంకన్న, సుదర్శన్, రాజు, సంధ్యారాణి, శ్రీనివాస్, సైదులు, వెంకట్రావు పాల్గొన్నారు.

సింహగర్జనకు తరలిరావాలి

దంతాలపల్లి: డిసెంబర్ 1న హైదరాబాద్‌లో మాలలు తలపెట్టిన మాలమహానాడు సింహగర్జన సభకు మాలలు భారీగా తరలి రావాలని మాలమహానాడు జాతీయ కార్యదర్శి ఆకోద భాస్కర్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరావు, సుధాకర్, రమేశ్, ప్రశాంత్, కన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన డీఈఓ



మహబూబాబాద్ రూరల్: ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌ను డీఈఓ రవీందర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. డీఈఓ వెంట జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఎంఈఓలు ఇస్లావత్ లచ్చిరాం, వాంకుడోత్ బాలాజీ, ఎస్.వెంకటేశ్వర్ రావు ఉన్నారు.

'దీక్షా దివస్'ను విజయవంతం చేయాలి

● మాజీ ఎమ్మెల్యే కోటేశ్వర్‌రావు

మహబూబాబాద్: ఈనెల 29న నిర్వహించే దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని కార్యక్రమ జిల్లా ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కొండా బాలకోటేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మాజీ ఎంపీ మాలోత్ కవిత క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 28న మాజీ ఎంపీ క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని పార్టీ మండల అధ్యక్షులు, కార్యదర్శులు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ముఖ్య నాయకులతో సమావేశం ఉంటుందని, హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, మాజీ జెడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు, మున్సిపల్ వైస్ చెర్మన్ మార్నెని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కోటేశ్వర్‌రావు

మహాధర్నాలో జేబు దొంగల చేతివాటం

మహబూబాబాద్ రూరల్: లగచర్ల గిరిజనులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన మహాధర్నాలో జేబు దొంగలు చేతివాటం ప్రదర్శించారు. ఐదుగురి జేబుల్లోని రూ.27,500 నగదును జేబు దొంగలు అపహరించినట్లు గుర్తించగా మరికొంతమంది ప్రముఖుల జేబుల్లోని నగదు కూడా చోరీ జరిగినట్లు సమాచారం. మహబూబాబాద్ మండలంలోని ఆమనగల్ గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ గంధం ఉప్పలయ్య రూ.5వేలు, నెల్లికుదురు మండలంలోని వస్రాం తండా మాజీ సర్పంచ్ గుగులోత్ మాన్ సింగ్ రూ.10వేలు, మదనతుర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మంద అశోక్ రూ.7,200, ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన నిడిగంటి యాదగిరి రూ.3,300, గూడూరు మండలంలోని సురేష్ నగర్ గ్రామానికి చెందిన అజ్మీరా శోభన్ రూ.2వేలు నగదు పోగొట్టుకున్నారు. నగదు అపహరణకు గురైన బాధితులు మహబూబాబాద్ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పొగాకు ఉత్పత్తుల నివారణకు నడుం బిగించాలి


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సుగుణాకర్‌రాజు

తొర్రూరు: పొగాకు ఉత్పత్తుల నివారణకు నడుం బిగించాలని తొర్రూరు ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ పి. సుగుణాకర్‌రాజు తెలిపారు. పొగాకు ఉత్పత్తుల నివారణపై పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలుర గురుకులంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై ఉపేందర్‌తో కలిసి సూపరిటెండెంట్ మాట్లాడారు. పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల దుష్పరిణామాలు ఉంటాయని, శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్, వైద్యులు మీరాజ్, ప్రియాంక, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సెంట్రింగ్ కర్రల చోరీ

గూడూరు: మండలంలోని మర్రిమిట్టలో ఓ సెంట్రింగ్ మేస్త్రీకి చెందిన రూ.లక్ష విలువ చేసే కర్రలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకుపోయినట్లు బాధితుడు తుర్స వెంకటేష్ ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వివరాల ప్రకారం తుర్స వెంకటేష్ అనే వ్యక్తి నూతన భవన నిర్మాణాలకు సెంట్రింగ్ కర్రలు పెడతాడు. అందుకోసం రూ. 1.20లక్షలు పెట్టి కర్రలను సమకూర్చుకున్నాడు. మర్రిమిట్టలోని తన ఇంటికి సమీపంలో కర్రలను భద్రపరుచుకున్నాడు. సోమవారం ఉదయం లేచి కర్రలు ఉన్న ప్రదేశంలో చూడగా, ఒక్కటి కూడా అక్కడ లేకుండా గుర్తు తెలియని వ్యక్తులు పట్టుకుపోయినట్లు గుర్తించాడు. వెంటనే బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రెగ్యులరైజ్ చేయాలని నిరసన

మహబూబాబాద్: రాత పరీక్ష లేకుండా ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని టీఎస్టీఓఎస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, మెడికల్‌ఫోరం జిల్లా అధ్యక్షురాలు మంగమ్మ, ఏఎన్ఎం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఎన్ఎంలు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సమస్యలపై అధికారులు హామీలు ఇస్తున్నారు కాని అవి పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏకపక్షంగా డిసెంబర్ 29న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రకటించిందన్నారు. ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. వయోపరిమితి ఎత్తివేసి సర్వీస్ వెయిటేజ్ మార్కులు 50మార్కులు కలపాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోకు, డీఎంహెచ్ఓకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, రామకృష్ణ, పురుషోత్తం, రాజు, ఏఎన్ఎంలు నసీమా బేగం, సువర్ణ, పార్వతి, వనిత, సుమలత, సరిత, స్నేహలత, తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఎన్ఎంలు

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి


నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

గంగారం: మండలంలోని మర్రిగూడెం గ్రామం పుల్సలగుంపు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సంద్ర ఉపేందర్ విధులు నిర్వహిస్తున్నాడు. ఈనెల 25న ఉదయం విధి నిర్వహణలో పాఠశాలకు వెళ్తుండగా మండలంలోని బావురుగొండ సమీపంలో లారీ ఢీకొట్టడంతో ఉపాధ్యాయుడు అక్కడికక్కడే మృతిచెందాడు. సోమవారం మండల కేంద్రంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించిన నిరసన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా రూ. 50లక్షలు చెల్లించి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏటీఏ, యూటీఎఫ్, డీటీఎఫ్, పీఆర్‌టీయూ, ఏటీఎఫ్, టీపీటీఎఫ్ సంఘాల బాధ్యులు సువర్ణపాక పాపారావు, కల్తి కాంతరావు, ముడిగ రాంచందర్, సుంచ శ్రీనివాస్, మోకాళ్ల సమ్మయ్య పాల్గొన్నారు.

శోభాయమానంగా స్వామివారి కల్యాణం

మహబూబాబాద్ రూరల్: శ్రీపద్మావతి శ్రీనివాసుల కల్యాణం జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర బజార్‌లో గల స్వయంభూ శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో సోమవారం వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ నిర్వాహకులు గద్దె రవి, అలుగువెల్లి వీరభద్రం ఆధ్వర్యంలో శ్రీరామ ఆలయం నుంచి శ్రీఅలివేలుమంగ పద్మావతి అమ్మవార్లు, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఉత్సవమూర్తులను రథంపై ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. శోభాయమానంగా అలంకరించిన వేదికపై స్వామివారు, అమ్మవార్లను కొలువుదీర్చి అర్చకులు శ్రీవారి కల్యాణోత్సవం కనులవిందుగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సతీష్, యూసుఫ్, వెంకన్న, సారయ్య, రాము, సత్తి, నారాయణ, యాదగిరి పాల్గొన్నారు.


స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

కేటీఆర్‌ను సత్కరించిన ఎర్రబెల్లి

తొర్రూరు: జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో పాల్గొని తిరుగు ప్రయాణంలో తొర్రూరుకు వచ్చిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సత్కరించారు.

మరిపెడలో ఘన స్వాగతం

మరిపెడ: మహాధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న కల్వకుంట్ల తారకరామారావు మరిపెడ మీదుగా వెళుతున్న క్రమంలో మండల కేంద్రంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు.


తొర్రూరు: కేటీఆర్‌ను సన్మానిస్తున్న దయాకర్‌రావు

సంక్షిప్త సమాచారం

కలెక్టరేట్ ఎదుట దివ్యాంగుల ధర్నా

మహబూబాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు దివ్యాంగులకు ఇస్తున్న పింఛన్ రూ.4వేల నుంచి రూ.6వేలు చేస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ డిమాండ్ చేశాడు. సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి గౌరమ్మ, కోశాధికారి, నరేష్, ప్రభాకర్, వెంకన్న పాల్గొన్నారు.

నేడు నాయకులతో సమావేశం

గార్ల: గార్ల ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సప్లమెంటరీ ఓటర్ల జాబితాపై నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మంగమ్మ సోమవారం వెల్లడించారు.

వెల్ఫేర్ బోర్డు ద్వారా అందించాలి

నెల్లికుదురు: భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా నేరుగా అందించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బాబు గౌడ్, యాకయ్య, ఐలేష్, వెంకన్న, రవి, ఐలయ్య, శ్రీను, సురేష్, సీతారాములు పాల్గొన్నారు.

ఏఐసీటీయూలో చేరిక

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని పలు మిల్లులకు చెందిన కార్మికులు, ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు సుమారు 100 మంది ఏఐసీటీయూ కార్మిక సంఘంలో చేరినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జీవనభృతి ఇవ్వాలని ఆందోళన

బయ్యారం: వ్యవసాయ కార్మిక కుటుంబాలకు జీవనభృతి ఇవ్వాలని కోరుతూ ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈధర్నాను ఉద్దేశించి మాస్‌లైన్ మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం, ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మగాని సత్యం మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు లచ్చయ్య, వెంకన్న, కృష్ణ, వెంకట్‌రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే యూటీఎఫ్ లక్ష్యం

కురవి: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారమే యూటీఎఫ్ లక్ష్యమని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. సోమవారం సీరోలు మండల కేంద్రంలో సంఘం మండల మహాసభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మంజుల, భాస్కర్‌రావు, కృష్ణాకర్‌రెడ్డి, సత్తార్, శాంతాకుమారి, శ్రీనివాస్, నూర్జహాన్, కల్యాన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

తొర్రూరు: బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. పట్టణంలో ఇటీవల మృతి చెందిన విశ్రాంత ఉద్యోగి అనుమాండ్ల వెంకట్‌రెడ్డి, రుద్రోజు శ్రీనివాస్‌ల కుటుంబాలను సోమవారం ఎమ్మెల్యే పరామర్శించారు. పరామర్శలో ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, నాయకులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, గంజి విజయ్‌పాల్‌రెడ్డి, సుంచు సంతోష్ ఉన్నారు.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు

నెల్లికుదురు: ఓ వివాహిత మహిళను వేధించిన ఘటనలో ఓ వ్యక్తిపై పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు అయింది. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలోని ఓ బేకరీ షాపులోని ఎస్టీ వివాహితను మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన యాటగాని రామకృష్ణ కొంత కాలంగా శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడని బాధితురాలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు యాటగాని రామకృష్ణపై ఎస్సీ ఎస్టీ అట్రసిటీ కేసు నమోదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

ప్రజాపాలనపై కళాజాతా

డోర్నకల్: మండలంలోని అమ్మపాలెం, తహసీల్దారు బంజర, వెన్నారం గ్రామంలో సోమవారం ప్రజాపాలనపై కళాజాతా నిర్వహించారు. కార్యక్రమంలో బృందం కళాకారులు బండ్ల వెంకన్న, కొమిరి వెంకన్న, గడ్డం రాజమౌళి, భరత్, అనిల్, వంగూరి శ్రీనివాస్, అశ్వని, కవిత, సింధూజ పాల్గొన్నారు.

మహాధర్నాకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



గార్ల/డోర్నకల్: మహబూబాబాద్‌లో నిర్వహించే మాజీ మంత్రి కేటీఆర్ మహాధర్నాకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాహనాల ద్వారా భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, రాధాకృష్ణ, శీలంశెట్టి రమేష్ శ్రీనివాస్, విద్యాసాగర్ ఉన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

దంతాలపల్లి: మండలం దాట్ల గ్రామ జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో చదువుకొని 2024 డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగం పొందిన వారికి పాఠశాల హెచ్ఎం కృష్ణయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. గ్రామ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకొని పట్టుదలతో కష్టపడి ఉన్నత శిఖరాలకు ఎదగడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నూతన ఉపాధ్యాయులు మమత, శేఖర్, మమత, అలేఖ్య, గణేశ్వరి, రోషిణి, సాయికుమార్ పాల్గొన్నారు.

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

డోర్నకల్: మండలంలోని ముల్కలపల్లి గ్రామ సీతారామాంజనేయస్వామి ఆలయంలో సోమవారం అయ్యప్పమాల ధరించిన 50 మంది భక్తులకు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వామి విష్ణు నంబూద్రి స్వామి, జవ్వాది రాంప్రసాద్ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు చేయూతనివ్వాలి



తొర్రూరు: సమాజ హితం కోరుతూ కార్యక్రమాలు చేసే వారికి చేయూతనందించాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ అన్నారు. స్థానికులు మారిపల్లి గోపి, స్వాతి దంపతుల సహకారంతో మదర్ వలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.25 వేల విలువ చేసే బోరు మోటారు అందించారు. పాలకేంద్ర శివారులోని స్నేహ నివాస్‌లో పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు సిరికొండ విక్రమ్, అధ్యాపకులు మర్సకట్ల అనిల్, నర్సయ్య, చారి, స్థానికులు రఘు, రమాకాంత్ పాల్గొన్నారు.